మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 8

# జిల్లాలో నేటి నుండి 24 వరకు గ్రామ సభలనిర్వహణ.

## - గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు.
## - గ్రామ సభల్లోనూ దరఖాస్తు తీసుకుంటాం
## - కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోఈ నెల 21నుండి 24 వరకు గ్రామ సభల నిర్వ హణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరో సా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరే లా పటిష్ట కార్యాచరణ అమ లు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తు లు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభు త్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసా య యోగ్యమైన ప్రతి ఎకరా కు 12 వేలు పెట్టుబడి సహా యం ప్రభుత్వం అందిస్తుం దని కలెక్టర్ తెలిపారు.భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడా దికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందిం చేందుకు ప్రభుత్వం ఇందిర మ్మ ఆత్మీయ భరోసాపథకాన్నిప్రారంభించనుందని తెలిపారు. 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసు కొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకా రం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబి తాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగు తుంద ని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణ యం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సభల్లో ఇచ్చిన దరఖా స్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయి నవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దర ఖాస్తులను కూడా పరిశీలి స్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పిం చకపోయినా గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖా స్తులు ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షే మ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యద ర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా చేయాలి

## - కలెక్టర్ విజయేంద్ర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్:** జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ఘనంగా చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జరిగిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను చేయాలని అర్.డి. ఓ ను ఆదేశించారు. వేదిక వద్ద త్రాగునీరు,పారిశుధ్యం నిర్వహణ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.సౌండ్, సిస్టం ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా శకటాలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.డి.అర్.డి. ఓ., అర్.డి. ఓ లతో కూడిన కమిటీ వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పథకాల పై శకటాలు,స్టాల్ లు ఖరారు చేయాలని సూచించారు.వివిధ శాఖల అభివృద్ధి ప్రగతి నివేదికలు ముఖ్య అతిథి సందేశం కొరకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందచేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని డి.అర్.ఆర్. కలెక్టరేట్ ఏ.ఓ.ను ఆదేశించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి. ఈ . ఓ.ను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 ను వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.అగ్ని ప్రమాద నివారణకు అగ్ని మాపక వాహనం సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అంద చేయుటకు వివిధ శాఖల అధికారులు ఈ నెల 23 లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితా అంద చేయాలన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అలంకరణ లైటింగ్ ఏర్పాటు చేయలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,అర్.డి. ఓ నవీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ వెబెక్స్




**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రారంభించనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారుల గుర్తింపు కు జిల్లాలో నేటి నుండి ఈనెల 24 వరకు, గ్రామ సభలకు నిర్వహణపైన కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులతో కలిసి వెబెక్స్ ద్వార జిల్లాలోని నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు,పంచాయతీ కార్యదర్శుల ఇతర సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలన్నారు. అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, త్రాగు నీరు,నీడ ఏర్పాటుకు టెంట్,మైక్ సెట్ తదితరజి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.గ్రామ సభల వద్ద నాలుగు పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభలు షెడ్యూల్ సమయం,నిర్వహించే ప్రదేశం పై ముందు రోజూ గ్రామంలో టా%శీ% టా%శీ% ద్వారా ప్రచారం గావించాలన్నారు. గ్రామ సభలు షెడ్యూల్ ఎం.పి.లు,శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని సూచించారు.గ్రామ సభల షెడ్యూల్ మండల సమాఖ్య,గ్రామ సంఘం అధ్యక్షురాలు కు సమాచారం అందించి మహిళా సంఘాల మహిళలు పాల్గొనేలా చూడాలని అన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కూడా సమాచారం అందించి భాగస్వామ్యులను చేయాలని అన్నారు ఉపాధి హామీ పనులు నిర్వహించిన కుటుంబాలు గ్రామ సభలకు హాజరు అయ్యేలా చూడాలన్నారు.గ్రామ సభలు రాష్ట్రీయ గీతం తో ప్రాంభించాలన్నారు.ప్రభుత్వం నుండి వచ్చిన సందేశం చదవాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని అన్నారు. గ్రామ సభలో ప్రజా పాలన లో వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులు,పౌర సరఫరాల శాఖ నుండి అందిన జాబితా,మీ సేవ పోర్టల్ లో రేషన్ కార్డు లో కుటుంబ సభ్యుల చేరిక దరఖాస్తులు, రుణ మాఫీ జాబితా,వ్యవసాయ యోగ్యమైన,యోగ్యం కాని భూముల లబ్ధిదారుల జాబితా,2023-24 సంవత్సరం లో ఉపాధి హామీ పథకం లో 20 రోజుల పని చేసిన కుటుంబంల భూమి లేని వ్యవసాయ కూలీల జాబితా,ఇందిరమ్మ ఇండ్ల ఇంటి స్థలం,ఇంటి స్థలం లేని జాబితా లు ఉండాలని అన్నారు. అభ్యంతరాలుంటే స్వీకరించాలని,కొత్త దరఖాస్తులు కూడా స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని అన్నారు.అర్హులైన అందరికీ నాలుగు సంక్షేమ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల నిరంతర ప్రక్రియ అని,జాబితాలో పేరు లేకుంటే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు గ్రామ సభలో జాబితా తుది జాబితా కాదని,గ్రామ సభ లో ప్రదర్శించిన జాబితా,కొత్త దరఖాస్తులు స్వీకరించి పరిశీలన అనంతరం ప్రభుత్వ ఆదేశాల ననుసరించి అందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామ సభలు నిర్వహణ పై ప్రతి రోజూ నివేదిక అందించాలని కోరారు.

## మంద జగన్నాథంకు మాజీ మంత్రుల నివాళి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** దివంగత మాజీ మంత్రి మంద జగన్నాథంకు మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. సోమవారం హైదరాబాద్ సాగర్ రోడ్డులోని కెకె గార్డెన్స్ నందు స్వర్గీయ మాజీ ఎంపీ మందా జగన్నాథం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి , జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, మహబూబ్నగర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ , దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి , అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరై నివాళులు అర్పించారు. వారి వెంట రేషన్ డీలర్స్ అసోసియేషన్ జడ్చర్ల నాయకులు కొంగలి నాగరాజు, ఖాజా ఉన్నారు.

## గ్రామ సభలను విజయవంతం చేయలి బిఎంపీడీవో ఇసాకుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై మండలంలో ఈనెల 21 నుంచి 23 వరకు నిర్వహించే గ్రామసభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో ఇసాకుసేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామసభలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడతూ మండలంలోని 17 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 21న మర్రిపల్లి, శాంతిగుడెం, సారంబండతండా, కమల్ పూర్ తండా , గోకారం, చంద్రాయన్పల్లి, 22న చారకొండ, శేరిఅప్పారెడ్డిపల్లి, జేపల్లి, అగ్రహారంతండా, రామచంద్రాపురం, 23న నిర్చనగుడ్డ, తుర్కలపల్లి, తిమ్మాయిపల్లి, ఎర్రవల్లి, గైరాన్ తండా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామసభల్లో వివిధ పథకాలకు సంబందించిన వివరాలను ప్రకటించడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన వారు వివిధ పథకాలకు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటేష్ పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవిశంకర్, శ్రీను, వినోద్, మల్లేష్, చెన్నకేశవులు, పవన్, కుమార్, శ్రీ ఫణి, శ్రీలత, సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు, నజీమ్ ,సుల్తాన్ పాల్గొన్నారు.

### గెలుపోటములను సమానంగా స్వీకరించాలి డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస పాలు అన్నారు. మండలంలోని జూపల్లిలో స్వామి వివేకానంద జయంతిని సపురస్కరించుకొని గాంధీజీ యువజన సంఘం, వాలిబాల్ అసోసియోషన్ సంయుక్త ఆధ్వర్యం లో వాలీబాల్, ఉపన్యాసం, వ్యాసరచన, ముగ్గుల పోటీలను వారం రోజుల పాటు నిర్వహించారు. ఈపోటిల్లో గెలుపొందిన వారికి సోమవారం బహుమతులు అందజేశారు. వాలీబాల్ పోటీలో మొదటి బహుమతి గెలుపొందిన విద్యానగర్ టీం కు డీసీసీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తఫాలు రూ. 10 వేలు ఆందజేశారు. రెండవ బహుమతి గెలుపొందిన జూపల్లి సన్రైజ్ టీంకు జూపల్లి మాజీ ఉపసర్పంచ్ కలమందల జగపతి రూ.5 వేలు అందజేశారు. జూపల్లి గాంధీజీ యువజన సంఘం ఆధ్యక్షుడు నాయిని పరంజ్యోతి గెలుపొందిన టీం లకు షీల్డ్స్, మెమొంటోస్ అందిజేశారు. కార్యక్రమంలో సత్యహరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షుడు రాములు యాదవ్, తెలంగాణ ఉద్యమ నేత బొజ్జయ్య, ఎండి బిక్కన్, గిరియాదవ్, మల్లేష్, నరేష్ గాంధీజీ యువజన సంఘం సభ్యులు సీరాజ్, మల్లేష్, మహేష్ చత్రపతి, జూపల్లి వాలిబాల్ అసోసియోషన్ సభ్యులు వెంకటేష్ హుసేన్, ఇర్ఫాన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం ఉట్కూర్ మండల కార్యాలయంలో గ్రామ సభ టీం సభ్యుల సన్నాహక సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై పలు సూచనలు చేశారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి జరిగే గ్రామసభలలోఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డులు, రైతు భరోసా కు సంబంధించినటువంటి లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించి, ఈ జాబితాలో పేర్లు రానీ లబ్ధిదారులు ఎవరైనా ఉంటే, గ్రామ సభలో వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామ సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రంలో ఉండే ప్రజాపాలన సేవా కేంద్రాలలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ కార్యక్రమాల గురించి గ్రామసభలలో సమగ్రంగా వివరించి ఎలాంటి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సభలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను ఒక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని, గ్రామసభ అనంతరం తదుపరి డాటా ఎంట్రీ చేయించాలని కలెక్టర్ తెలియజేశారు, ఈ సమావేశానికి మండల తాసిల్దార్ చింత రవికుమార్, ఎంపీడీవో ధనంజయ గౌడ్, ఏవో గణేశ్ రెడ్డి, ఎంపీ ఓ, రాజు వివిధ గ్రామాల కార్యదర్శిలు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మాతృ మరణాలను నివారించాలి -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కే.వి స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని డి .ఎమ్ .హెచ్. ఓ. ఛాంబర్ లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్ష కమిటీ సమావేశము నిర్వహించారు. ఇటీవల తాడూర్,పదర,మరియు బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో జరిగిన మూడు మాతృ మరణాలను సమీక్షించారు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ జరిగిన మూడు మాతృ మరణాలకు కారణాలను తెలుసుకొని, అవి మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టడమే ఈ సమీక్ష సమావేశం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సంబంధిత ఏ. న్.ఏం. ల రికార్డులను మరియు రిపోర్ట్ లను పరిశీలించారు. గర్భవతులు నమోదు చేసుకున్న వెంటనే ఏ.ఎన్. ఎం. లు గర్భవతులకు ముఖ్యంగా రక్తపోటు, రక్తంలో హిమోగ్లోబిన్ మరియు గ్లూకోజు స్థాయి పరీక్షలు నిర్వహించాలని మరియు సకాలంలో వైద్యాధికారిచే మరియు గైనకాలజిస్ట్ చే పరీక్షలు చేయించాలన్నారు. గర్భవతిలో ఏమైనా ప్రమాదకర లక్షణాలు కనిపిస్తే పర్యవేక్షణ సిబ్బంది వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భవతులు సుఖ ప్రసవం అయ్యేంతవరకు ప్రత్యేక వైద్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ రామకృష్ణ, అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రభు, డిప్యూటీ డి.ఏం. హెచ్. ఓ. డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ తార సింగ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, గైనకాలజీ డాక్టర్ కవిత వైద్యాధికారులు, పి హెచ్.ఎన్ మంగమ్మ,%వీూఎజూ% నిరంజన్ సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికై ప్రజాపాలన గ్రామసభలు - ఎంపీడీవో చంద్రశేఖర్

**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోయే వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎంపిక కోసం నేటి నుంచి 24వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. ఈనెల 26 నుండి ప్రభుత్వ అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికై ఈనెల 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి రూపొందించిన ముసాయిదా జాబితాను గ్రామ సభలో చదివి వినిపించి తుది జాబితా ఎంపిక చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వెల్లడించారు. తాసిల్దార్ పాండు నేతృత్వంలోని అధికారుల బృందం 21న వల్లభాపూర్, రాంపూర్ 22న బాకారం, సురాపూర్ 23న మాడాపూర్ ఎంపీడీవో చంద్రశేఖర్ బృందం 21న అంబటిపల్లి 22న శాయిన్ పేట,అవుసలికుంట 23న శ్రీరంగాపురం, డిప్యూటీ తహసిల్దార్ పట్టాభి బృందం 21న లింగాల 22న చెన్నంపల్లి, ధారారం 23న ఎంసి తండా, మండల వ్యవసాయ అధికారి అనిల్ బృందం 21న దత్తారం, జిలుగుపల్లి , 22న కోమటికుంట, కొత్తకుంటపల్లి, 23న కేసీ తండా, శ్రీనివాసులు ఏఈ బృందం 21న అప్పాయి పల్లి,పద్మాన్న పల్లి ,22న రాయబారం, క్యాంపు రాయవరం, 23న అప్పాపూర్ పెంట గ్రామాలలో నిర్వహించనున్న గ్రామ సభలకు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పలుగురాళ్ళ గుట్టపై కవాతు నిర్వహిస్తాం..

- పెద్దగుట్టను చెరబట్టిన ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదాం..
- ప్రజల మనోభావాలను అభిప్రాయాలను పట్టించుకోని గత ప్రభుత్వం...
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో మైనింగ్ పనులను దక్కించుకొని ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఆ గ్రామ శివారులోని పలుగురాళ్ల మైనింగ్ గుట్టను ప్రజలతో కలిసి సందర్శించారు. గుట్టపై రాళ్ళను తవ్వుతున్న యంత్రాలు పనులు చేస్తున్న ఎస్వీఆర్ సిబ్బందిని అనుమతులపై ఆరా తీశారు. అనుమతులు చూపించడంలో నిర్లక్ష్యం చేయడంతో మైనింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడగా అనుమతులపై సమాధానం దాటవేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పలుగురాళ్ల గుట్ట పశువులకు గొర్రెలకు, మేకలకు ఆధారంగా ఉంటుందని పనులు ప్రారంభమైనప్పుడే ప్రజలు నిరసన వ్యక్తం చేశారు కానీ పనులు తీసుకున్న ఎస్.వి.ఆర్ కాంట్రాక్టర్ గ్రామస్థుల ఆందోళన పట్టించుకోకుండా ఎదేచ్ఛగా భారీ యంత్రాల సహాయంతో బ్లాస్టింగ్ చేసి గుట్టను తవ్వి సొమ్ము చేసుకుంటున్నాడన్నారు. బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లు దెబ్బతినడమే కాకుండా సమీప పొలాలలో రాళ్లు మట్టి పడి పంటలకు ఇబ్బంది కలగడంతో పాటు రైతులు సైతం బిక్కు బిక్కు మంటు పొలాల దగ్గరకు వెళ్తున్నారన్నారు.ప్రజలకు రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న అడిగే నాధుడు కరువయ్యాడని, సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్లుగానే ఆంధ్ర కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం చూస్తే వాటా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. గత పాలకుల తప్పిదాలను ప్రజా ప్రభుత్వం చేయడం సహించరానిదన్నారు. వనపర్తి ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కాంట్రాక్టు రద్దు చేయించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎస్వీఆర్ కాంట్రాక్టును రద్దు చేసుకోవాలని, మొండికేసి పనులు చేస్తే బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పలుగురాళ్ల గుట్టపై కవాతు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారిని, జిల్లా మైనింగ్ అధికారి గోవిందరాజులను కలిసి తాటిపాముల గ్రామంలో ఆర్ బి ఆర్ క్రషర్ యాజమాన్యం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని, అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు.స్పందించిన కలెక్టర్ వెంటనే తాటిపాముల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్, దేవర శివ, మ్యాదరి రాజు, వసంత చారి, నాగరాజు యాదవ్, గ్రామస్తులు సంద కేశవులు, ఎనుముల మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటి పనులకు శంకుస్థాపన



**మరికల్ మేజర్ న్యూస్:** పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకే ఇందిరమ్మ ఇల్లు నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటి నిర్మాణానికి సోమవారం రోజున ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 గ్యారంటీల పథకాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల స్కీన్ తో పక్కా ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు ప్రతి సంవత్సరానికి లబ్ధిదారులకు చేకూర్చాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గ్రామాల్లో గ్రామసభ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసిందని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి. కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి. మండల అధ్యక్షుడు బెలగొండి ఈరన్న. పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్. పోలేమోని ఆంజనేయులు. పోలమోని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిస్ సొసైటి లో సన్నారకము యురియా అందుబాటులో ఉంది.



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నీ పీఎసిఎస్ సొసైటి లో యసంగి సీజన్ కు ఉమ్మడి మండల రైతులకు సరిపడ 20.250 మెట్రిక్ టన్నుల యూరియ ఉన్నట్లు సొసైటి చైర్మన్ నర్సింలు సోమవారము ఒక ప్రకటనలో తెలిపారు, యూరియా కావలిసిన రైతులు సొసైటి సెక్రెటరీ భాస్కర్ ను సంప్రదించాలనీ ఆయన తెలిపారు.

## పార్టీ పటిష్టతకు పాటు పడాలి నాగురావు నామాజీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం లో బిజెపి పటిష్టతకు పాటు పడాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ అన్నారు.సోమవారం నారాయణపేట మండలం బిజెపి అధ్యక్షురాలు జ్యోతి నాగురావు నామాజీ నీ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నామాజీ జ్యోతి ,సాయిబన్న దంపతులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలు సాధించి బిజెపి సత్తా చాటాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ,మండల యువ మోర్చ. అధ్యక్షుడు కార్తిక్,పట్టణ కోశాధికారి హన్మంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## లహరి స్మారకంగా క్రీడాకారులకు జర్సిల పంపిణీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం కోట కొండ పిడి రమణ,నారాయణపేట కోర్టు డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి దంపతుల కూతురు లహరి జన్మదినం శ్మారకంగా సందర్భంగా సోమవారం కోట కొండ పాఠశాలలో క్రీడాకారులకు వారు జర్సీ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జి ఎచ్ ఎం సునీత, ఉపాధ్యాయలు విద్యర్థులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా ప్రధాని నరేంద్రమోదీ పాలన...

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహించడం జరిగింది. కార్యాశాలలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు 2015 నవంబర్ 26న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించి ప్రతిఏటా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని దేశంలోని 140 కోట్ల మంది ప్రజలకు రాజ్యాంగం పవిత్రమైనది సర్వోన్నతమైనదని, శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో లోక్ సభ రాజ్యసభలో రాజ్యాంగంపై ప్రత్యేక చర్చ జరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ గౌరవార్థం పంచ తీర్థలు జన్మస్థలం-మావు మహారాష్ట్ర, శిక్షా భూమి లండన్,దీక్షా భూమి నాగపూర్, చైతన్య భూమి ముంబై మరియు మహాపరినిర్వాన్ ఢిల్లీ లను అభివృద్ధి చేస్తున్నామని రాజ్యాంగం వర్తమానానికి మరియు భవిష్యత్తుకు మార్గదర్శని నేటి ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే నన్న మోదీ గారి మాటలను ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బీ.శ్రీశైలం మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటుకు వెళ్లకుండా కాంగ్రెస్ ఓడించిందని దేశాన్ని అత్యధిక ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వలేదని బిజెపి మద్దతుతో జనతా ప్రభుత్వంలో బి.ఆర్ అంబేద్కర్ గారికి భారతరత్న ఇచ్చారని రాజ్యాంగబద్ధ పాలన కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారితోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గణతంత్ర దినోత్సవం వరకు చేయబట్టబోయే కార్యక్రమాలు. జనవరి 20%ఁ%21 తేదీ లలో జిల్లాల వారీగా సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యాశాల నిర్వహణ. 2.22%ఁ%23 తేదీలలో ఎస్సీ ఎస్టీ బస్తీలలో సమావేశాల నిర్వహణ. 3.24%ఁ%25 తేదీలలో కళాశాలలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ల సంపర్క్ రాజ్యాంగం పట్ల బీజేపీ నిబద్ధతను యువతకు వివరించాలి. 4.. 26న ప్రతి పోలింగ్ బూత్ లో గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం మరియు భారత రాజ్యాంగంలోని ప్రవేశిక మరియు ఆదేశిక సూత్రాలను చదివి వినిపించాలి. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రామన్ గౌడ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ యో మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి శ్రీమతి సుమిత్రమ్మ కార్యదర్శి కే శివారెడ్డి ముప్పూరి చెన్నయ్య జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మోర్చాల నాయకులు కృష్ణ గౌడ్ నరసింహనాయుడు పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ కావలి క్రాంతి నాయుడు బాలు నాయక్ పట్టణ యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనా సన్ షైన్ స్కూలు విద్యార్థులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విశ్వం ఎడుటెక్ -ఇండియా వారి ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పోటీ పరీక్షలు ఆదివారం మహబూబ్ నగర్ లోని పద్మాలయ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాల వారీగా సుమారు 80 స్కూళ్ల నుండి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అబాకస్ సీనియర్ విభాగంలో ఒకటవ లెవెల్ రెండవ లెవెల్ లో ప్రథమ బహుమతులను నారాయణపేట లోని స్టానికనికి చెందిన సన్ షైన్ స్కూలు విద్యార్థులు గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. విజేతలకు మహబూబ్ నగర్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు మరియు మహబూబ్ నగర్ పట్టణ ట్రస్మా అధ్యక్షులు సర్టిఫికెట్లను , ట్రోఫీలను విజేతలకు అందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా గెలుపొందాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడుటెక్ జోనల్ ఇంచార్జ్ నరసింహ గారు మరియు వారి టీము, సన్ షైన్ స్కూలు కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి , ప్రిన్సిపాల్ సాధన, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర జిల్లాలో విజయవంతం

### - పెద్ద మొత్తంలో పాల్గొన్న ముదిరాజ్ నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర సోమవారం నారాయణ పేట నియోజక వర్గం చేరింది. యాత్ర సభ్యులను స్థానిక ముదిరాజ్ సంఘాల జిల్లా ముఖ్య నాయకులు , వివిధ పార్టీల నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది ఆనంతరం బైక్ ర్యాలీ గా స్థానిక చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ చౌరస్తా మీదుగా సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూల మాలలు వేసిన అనంతరం యాత్రను ఉద్దేశించి జిల్లా ముదిరాజ్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ, యువకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోశించినట్లు నేడు యువత మన జాతి కొరకు సంఘాలు ఏవైనా ముఖ్య అంశం అయిన రిజర్వేషన్ కోసం కష్టపడాలని డా.శివ ముదిరాజ్ బృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువకులనుద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా శివ ముదిరాజ్ మాట్లడుతూ,ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బీసీ డీ నుండి బీసీ ఏ లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు తనం , రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది..అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు సంఘీభావం తెలుపుతూ సహకరించిన కుల పెద్దలు , వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ బస్ యాత్రలో బ్రహ్మం ముదిరాజ్ , సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, మురళి ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. - మున్సిపల్ వైస్ చైర్మన్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలనీ నారా యణపేట మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామా జీ అన్నారు.అనారోగ్యంతో చికిత్స పొందిన నారాయణపేట పట్టణం బురుడివాడి కి చెందిన ఎస్.శంకర్ కు సి ఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన 21 వేల 500 చెక్కును,అలాగే దన్వాడ మండలం కంసాన్ పల్లికి చెందిన శంక్రమ్మకు 22వేల 5 00 చెక్కును నందు నామాజీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో చికిత్స పొందినందున సి ఎం రిలీఫ్ ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సహకారంతో మంజూరు అయ్యాయని నందు నామా జి తెలిపారు.పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన మంత్రి కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ ,పట్టణ మాజీ అద్యక్షుడు మిర్చి వెంకటయ్య,,హన్మంతురావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎం జి ఈ లో విశాల్ ప్రతిభ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా జరిగిన ఎఫ్ ఎం జి ఈ పరీక్షలో నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన పగుడా కుల విశాల్ అసమాన ప్రతిభ కనబరి ఉత్తిర్నుడయాడు.దేశ వ్యాప్తంగా 45 వేల మంది డాక్టర్లు ఎఫ్ ఎం జి ఈ పరీక్షలు రాస్తే అందులో కేవలం 13 వందల మంది మాత్రమే ఉత్తీర్ణులైనారు.అందులో విశాల్ ఉండడం విశేషం.విశాల్ ప్రతిభ ను గ్రామస్తులు,పెద్దలు అభినందించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
21 జనవరి 2025

## విజయవంతమైన పశు వైద్య శిబిరం..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో టీఎస్ ఎల్ డి ఏ ఆధ్వర్యంలో సోమవారం మండల పశు వైద్యాధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి అవసరమగు మందులను ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం పాల ఉత్పాదనలో అభివృద్ధి సాధించిన రైతులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో. వైద్యులు. శ్రీనాథ్. విజయ డైరీ అధ్యక్షులు కానుగుల యాదయ్య. రమేష్. పాడి రైతులు. మల్లేష్. రమేష్. వెంకటయ్య. పశు వైద్య సిబ్బంది. నరేష్ రెడ్డి. వెంకన్న. నరసింహ. పనిందర్ రెడ్డి. గోపాలమిత్ర సూపర్వైజర్ లక్ష్మయ్య. విజేందర్ బాలు. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శుభం ఫంక్షన్ హాల్ లో సోమవారం కీర్తి ఉన్నత పాఠశాల 2008-2009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యుగంధర్, సలీమ్, మురహరి, కృష్ణ కుమార్, పద్మ, రమాదేవి, పూర్వ విద్యార్థులు పడకంటి వెంకటేష్, శివాజీ, క్రాంతి, మణికంఠ, పర్వతాలు, జావీద్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను,ల్యాబ్ ను,ఫార్మసీ రికార్డులను,ఆస్పత్రిలో ప్రసవమైన బాలింతలను పరామర్శించారు, రోగులకు అందుతున్న సేవల గురించి స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు.ఇంకా మెరుగైన సేవలను అందించాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో చక్రపాణి, రాములు, శ్రీనివాసులు, విజయ, జయశీల, రాఘవేందర్, శరభ లింగం, భవాని సింగ్, భాగ్యలక్ష్మి,కవిత, రమాదేవి, జ్యోతి తదితరులు ఉన్నారు.

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలి



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలో ఉన్న విషపూరిత కోనో కార్పస్ చెట్లను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అడ్డాకుల గ్రామంలో గల సర్వీస్ రోడ్డు కు ఇరువైపుల కోన్ కార్పస్ చెట్లు వీధి లైట్లకు అడ్డుగా పెరిగాయని, చెట్ల వల్ల రాత్రి పూట లైట్లు ఉన్నా పరిసరాలు చీకటిగానే ఉంటాయని ఈ చెట్లు ఏపుగా పెరిగి కరెంట్ తీగలకు అడ్డుగా పెరుగుతున్నాయని, అండర్ పాస్ అంత చెత్త చెదారంతో నిండి ఉండి ,అక్కడ ప్రజలు మూత్ర విసర్జనలు చేయడం వల్ల దుర్గంధంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుకున్నారని. రాత్రిళ్ళు సర్వీస్ రోడ్డు పై ఆగిఉన్న వాహనాల నుండి డీజిల్ దొంగతనలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని చీకటిని ఆసరా చేసుకొని దొంగలు కిరాణా దుకాణాల సెట్టర్స్ కూడా తెరిచే ప్రయత్నాలు చేస్తున్నారని అందువల్ల కోనో కార్పస్ చెట్ల గురించి గ్రామపంచాయతీ అధికారులు నిర్ణయం తీసుకోవాలని, చెట్లను తొలగించడమా లేదా కొమ్మలు నరకడమా ఎవరికి ఉపయోగం లేని చెట్ల వల్ల ప్రజలే కాదు పశుపక్షాదులు అనారోగ్యనికి గురవుతున్నాయని . ఎల్ అండ్ టి అధికారులు గ్రామపంచాయతీ అధికారులు సమన్వయంతో త్వరగా నిర్ణయం తీసుకోని,సమస్యకు పరిష్కారం చూపించాలని అడ్డాకుల గ్రామస్తులు కోరుచున్నారు.

# గ్రామ సభల్లో ఎవ్వరికీ అన్యాయం జరగొద్దు

### - అర్హులందరి పేర్లు ఆమోదించండి - 83280 09760 నెంబరుకు ఫిర్యాదు చేయొచ్చు



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఈనెల 21 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగవద్దని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తాను కూడా కొన్ని గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరు అవుతానని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు లో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారుల పైననే ఉందని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. అధికారులు ఆమోదించిన జాబితాలలో అనేకమంది అర్హుల పేర్లు లేవని ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులందరి పేర్లను జాబితాలో చేర్చి వాటిని గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని గ్రామసభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. తాను కూడా గ్రామసభలలో ఆకస్మికంగా పాల్గొంటానని వెల్లడించారు. అధికారులు గ్రామ సభలలో ఆమోదించిన జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా పంపాలని కోరారు. గ్రామ సభలలో అర్హులైన వారి పేర్లను జాబితాలోకి చేర్చడంలో ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్వయంగా గాని, 83280 09760 ఫోన్ నెంబర్ ద్వారా గాని ఫిర్యాదులు చేయాలని అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ సభలకు ప్రజలు అందుబాటులో ఉండాలి



**మల్దకల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న నాలుగు కొత్త పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని 25 గ్రామ పంచాయతీల లో నేటి నుండి ఈ నెల 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు గ్రామ సభలను నిర్వహించి గ్రామ సభల ఆమేదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో అంజయ్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రజా పాలనలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల సమగ్ర కుటుంబ సర్వేలో హౌస్ టు హౌస్ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. వారి ఎంపికకు సంబంధించి ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ పంచాయతీలలో రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో అంజయ్య రెడ్డి తెలిపారు. అదేవిధంగా గ్రామ సభలు జరిగే తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలకు హాజరై లబ్ధిదారుల ఎంపికకు సహకరించాలని కోరారు. గ్రామ సభలు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియగా ఉంటుందని ఆయన తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తాం. - ఎంపీడీవో అంజయ్య రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, నిరంతర ప్రక్రియ అని ఎంపీడీవో అంజయ్య రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంజయ్య రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి ఈనెల 24 తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు స్కీమ్స్, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేయనున్న నేపథ్యంలో మల్దకల్ మండలంలోని 25 గ్రామపంచాయతీలలో గత వారం రోజుల నుండి వచ్చిన నివేదిక ప్రకారం సర్వే నిర్వహించడం జరిగిందని సమగ్ర సర్వే ద్వారా 1083 మరియు మీ సేవల ద్వారా 2752 అప్లికేషన్ దరఖాస్తులు కూడా రావడం జరిగిందని గ్రామ పంచాయతీలలో ప్రజల సమక్షంలో వారి ముందు ఉంచడం జరుగుతుందని అందులో అప్లికేషన్ చేసుకున్న వారి పేర్లు గ్రామ సభలో రానట్లయితే ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రజా పాలన కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ దరఖాస్తులు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియని ఎవరు మాటలు నమ్మవద్దని అన్నారు. ఇందులో లబ్ధిదారుల పేర్లు రాన్నట్లయితే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో అంజయ్య రెడ్డి కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు.. - కోస్గి సిఐ దస్రు నాయక్.



**కోస్గి మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోస్గి సీఐ దస్రు నాయక్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బాలికల పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో,షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ వారు చెప్పే మాటలు నమ్మవద్దని, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాల గురించి అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో వుంటూ మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత అని అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని,మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ ఫోన్ లకు దూరం ఉండాలని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని కష్టపడే తత్వం, కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తేన, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులకు విద్యార్థులు సూచించాలని,ప్రతి ఒక్కరిచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోస్గి పోలీసులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండీ 24 వరకు గ్రామలలో గ్రామ సభలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 28 గ్రామ పంచాయతీల గాను నేటి నుండి 24 తేది వరకు గ్రామాలలో గ్రామసభలు జరగనున్నట్లు మండల ఎంపీడీవో పి సుదర్శన్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఈ నెల 16 నుండి 20 వరకు లబ్ధిదారుల యొక్క వివరములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి లబ్దిదారుల ఎంపిక చేసిన జాబితాను గ్రామ సభల ద్వారా ఆమోదం చేయవల్సిన అవసరం ఉందని లబ్ధిదారుల జాబితాను గ్రామ సభ నందు చదివి వినిపించి తెలియజేయడం జరగుతుంది. ఇట్టి గ్రామ సభలకు పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతి స్పెషల్ ఆఫీసర్, గ్రామ స్థాయి అధికారులకు ఇందిరమ్మ కమిటి సభ్యులు పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొంటారని తెలిపారు. నేడు కోటకొండ,శేర్నపల్లి,సింగారం, కొల్లం పల్లి, చిన్నజట్రం, అప్పక్ పల్లి, భైరం కొండ రేపు 22 తారీఖున బండగొండ, శాసన్ పల్లి, ఎక్లాస్పూర్, అప్పిరెడ్డిపల్లి, లక్ష్మీపూర్, అంత్వార్ 23 తారీఖున అభంగాపూర్, ఊట కుంట తండా, పేరపళ్ళ, మీది తండా, జాజాపూర్, పిల్లిగుంట తండా, లింగంపల్లి, బోయిన్ పల్లి, బోయిన్ పల్లి తాండ 24 తారీఖున బొమ్మన్ పాడు, అమ్మిరెడ్డిపల్లి, జలాల్ పూర్, వండర్ గుట్ట తండా, తిర్మలాపూర్, మేక హనుమన్ తండా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలు ఉంటాయి కాబట్టి గ్రామ ప్రజలందరూ సమయానికి చేరుకోవాలని తెలియజేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### - కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజా సమస్యలను పరిశీలించి సూచనలు ఇవ్వాలని చెప్పారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుండి 85 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మొదలైన పథకాలను గ్రామసభల ఆమోదంతో సమర్థవంతంగా అమలు పరచుటకు గాను మండలంలోని అన్ని పంచాయతీలలో ఈనెల21నుండి24వరకు ప్రజా పాలన గ్రామసభలు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని,రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.నేడు మండల పరిధిలోని కొల్లూరు, ఇప్పటూరు, కొత్తపల్లి, చాకలిపల్లి, హాజిలాపూర్, లింగంపల్లి, రేకులచౌడపూర్ గ్రామాలలో ఉదయం గ్రామసభలు,మధ్యాహ్నం బట్టోని పల్లితండా, కూచూరు, కొత్తపల్లి తాండ, కిష్టంపల్లి, యన్మన్ గండ్ల, కొల్లగుట్టతాండ, ఊరంచు తండా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు, ఈఅవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు.

## వార్డు సభల ద్వారా సమస్యల పరిష్కారం..



**కోస్గి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు పకడ్బందీగా నిర్వహించేందుకు మున్సిపల్ పరిధిలో వార్డు సభల ద్వారా సమస్యలు పరిష్కరించు కోవడానికి ప్రజలు వార్డు సభలకు రావాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు తెలిపారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్డ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ బరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం నిర్వహించే వార్డు సభలో ప్రజల సమస్యలను పరిస్కరించబడుతాయని అన్నారు.వార్డు కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో ఈనెల 21 నుండి 24 వరకు ప్రతి రోజు నాలుగు వార్డులలో వార్డు సభలు వుంటాయని ఆయన తెలిపారు. కోస్గి మున్సిపల్ పరిధిలోని నాలుగు వార్డులలో 1 వ వార్డ్ లో వార్డు అఫీస్ నందు,5 వ వార్డ్ లో వార్డ్ అఫీస్ నందు, 9వ వార్డులో వేణుగోపాల స్వామి దేవాలయం నందు, 13 వ వార్డ్ టీచర్స్ కాలనీ లో డా.కిష్టమ్మ ఇంటి దగ్గర వార్డు సభలు నిర్వహించబడుతాయని అన్నారు.కావున ఆయా వార్డు ల ప్రజలు అందరు హాజరు వార్డు సభలను వినియోగించుకోవాలని కోరారు.ఈసందర్బంగా ఆయా వార్డు ల అధికారులు,ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రిని,పోలీసులను దూషించిన వ్యకికి రిమాండ్..



**కోస్గి మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ని పోలీస్ సిబ్బందిని దూషించిన వ్యక్తికి మేజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్రు నాయక్,కోస్గి ఎస్ ఐ బాలరాజు లు తెలిపారు.సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోస్గి మండలం సర్జఖాన్ పేట్ గ్రామానికి చెందిన కోస్గి కృష్ణయ్య గౌడ్ తండ్రి బసయ్య గౌడ్ అనే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అదే విధంగా పోలీసులను అసభ్య పదజాలము ఉపయోగిస్తూ, వ్యక్తిగతంగా దూషిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగించి రెండు వర్గాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడమే కాకుండా వీడియోని సెల్ఫీ తీసుకొని తన ఫోన్లో నుంచి సోషల్ మీడియా ద్వారా వివిధ వ్యక్తులకు వాట్సాప్ గ్రూపులకు పంపడం తో ఈనెల 11వ తేదీన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.నిందితుడిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కి పంపించడంతో కోస్గి మున్సిఫ్ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ సోషల్ మీడియాలో గాని వివిధ వాట్సప్ గ్రూపుల్లో ఎక్కడైనా సరే రాజ్యాంగ పదవిలో ఉన్నవారిపైనా లేదా చట్టబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని గాని వ్యక్తిగతంగా దూషించి రెండు వర్గాలను రెచ్చగొట్టే విధంగా ప్రజాశాంతిని భంగం కలిగించే విధంగా చేస్తే వారిని తప్పకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున ప్రజలందరూ సామరస్యంగా ఉండాలని,వాట్సప్ లలో ఇతర సామాజిక మాధ్యమలలో కించపరిచే పోస్టులు పెట్టారదని కోస్గి పోలీస్ శాఖ తరుపున తెలియజేసారు.

# యువత క్రీడల్లో రాణించాలి.

### - కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పేట
### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలోని యువత క్రీడల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం మద్దూర్ గ్రామంలో సంక్రాంతి పండుగన సందర్భంగా జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు సీల్డ్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఓటమిని కృంగిపోకుండా గెలుపుకు సాధన ముఖ్యమని ఆయన తెలిపారు క్రీడలు మానసిక దారుఢ్యాన్ని ఇస్తుందని ఇలాంటి క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు క్రీడల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 360 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఈ క్రీడల్లో మొదటి బహుమతి సాధించిన అమరచింత జట్టుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ యాదవ్ సీల్డ్ తో పాటు 20 వేలు నగదు బహుమతి రన్నర్పుగా నిలిచిన సీసీ కుంట జట్టుకు సీల్డ్ తో పాటు పదివేల నగదును మాజీ సర్పంచ్ అంజనమ్మ బాలవర్ధన్ లు ఎమ్మెల్యే చేతుగా విజేతలకు అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఎస్ వెంకటేష్ వట్టెం శివ కుమార్ మాజీ కో ఆప్షన్ మహమూద్ యూత్ మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి సురేందర్ గౌడ్ గంజి బాలరాజ్ ఏ మధుసూదన్ రెడ్డి, అనిల్ రెడ్డి బాల్ రెడ్డి, రాజు, విమలన్న, తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా కందనూలు నిరంజన్ నియామకం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగుల ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం లో ప్రధాన కార్యదర్శి పనిచేస్తున్న కందనూలు నిరంజన్ ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వికలాంగుల విభాగం విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నియమించారు. ప్రభుత్వ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆయన వికలాంగుల సంఘం లో 18 సంవత్సరాల నుంచి వివిధ హోదాలో పనిచేస్తున్నారు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వికలాంగ ఉద్యోగుల హక్కుల కోసం క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సందర్భంగా వికలాంగుల జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా రెండవసారి ఎన్నికైన కందనూలు నిరంజన్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్త్రీ, శిశు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్ కి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా నాకు రెండవసారి అవకాశం కల్పించినందుకు మరింత బాధ్యతతో పనిచేసి వికలాంగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని కందనూలు నిరంజన్ చెప్పారు. ఆయన నియమకం పట్ల జిల్లా ప్రభుత్వ వికలాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బీరం సుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికుమార్, సంఘం గౌరవ సలహాదారులు కురుమయ్య, శ్రీకర్ రెడ్డి ఉపాధ్యక్షులు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, కార్యదర్శి మురళి, కోశాధికారి ప్రదీప్, ఏ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, కోటయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# మైలారంలో మైనింగ్ రచ్చ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలం మైలారం గ్రామంలో పలుగురాళ్ల మైనింగ్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో ప్రజలు వ్యతిరేకిస్తూ గత కొంతకాలంగా ఆందోళన నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వంలో మార్నింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వడంతో నాటి నుండి ఆందోళన చేపట్టారు ప్రభుత్వం మారిన మైలారంలో మైనింగ్ మంటలు ఆరడం లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ముకుమ్మడిగా మైనింగ్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు గ్రామస్తులు చేపట్టిన కార్యక్రమాలకు సంఘీభావం తెలుపుతూ బహుజన లెఫ్ట్ పార్టీ కమ్యూనిస్టు బి ఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలిమినేటి శ్రీశైలం రాష్ట్ర కార్యదర్శి ఎంఎం గౌడ్ ప్రజలకు మద్దతు పలుకుతూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు ఇవ్వడం జరిగిందని ప్రభుత్వ మారిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మళ్లీ తిరిగి మైనింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతూ ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నారని వారికి సంపూర్ణ మద్దతు బి ఎల్ పి ప్రకటించిందని అన్నారు. మైనింగ్ తవ్వకాలు దొరికితే గుట్ట కింద ఉన్న భూములు రైతులకు నష్టపోతారని ప్రజలు తీవ్రంగా మైనింగ్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ధర్నా నిరాహార దీక్షలు చేపట్టిన మైలారం గ్రామ ప్రజలు గ్రామానికి పోలీసులను రానివ్వకుండా కంచవేసి అడ్డుకుంటున్నారు దీంతో పోలీసులకు గ్రామస్తులకు వాగ్ వివాదం జరిగింది గ్రామస్తులు చేపట్టిన ధర్నాలకు ఆందోళనకు నిరాహార దీక్షలకు వామపక్ష పార్టీలు తమ పూర్తి మద్దతు ప్రకటించి తవ్వకాలను తవ్వకాలను వ్యతిరేకిస్తున్నాయని తవ్వకాలను అడ్డుకున్న ప్రొఫెసర్ హరి గోపాల్ డాక్టర్ లక్ష్మణ్ వెంటనే విడిచిపెట్టాలని తెలంగాణ ఉద్యమ నాయకులు జక్కా గోపాల్ ఉత్సవ పాండు డిమాండ్ చేశారు.

## యువత నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి.




**కల్వకుర్తి మేజర్ :** సమాజంలోని యువత నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాల లో యువత నాయకత్వం, సమాజ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున హాజరై మాట్లాడుతూ వివేకానందుడు చెప్పిన మాటలు అయన జీవిత చరిత్ర యువతకు ఆదర్శమన్నారు, కళాశాల వయస్సు నుంచే ప్రతి ఒక్కరు సమాజం పై అవగాహన పెంచుకోవాలని రాజకీయం, రాజ్యాంగ పై పట్టు సాధించాలని కోరారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం,మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడాలన్నారు, ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమల్లో పాల్గొనాలని, గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలు,ఏఐ టెక్నాలజీ పై దృష్టి సాధించాలని సూచించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థి వెంకటేష్ కు అవార్డు ప్రధానం చేయడం జరిగింది.కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ వేణు,లెక్చరర్స్ సదానందం గౌడ్, రమాకాంత్, బీమేష్,రాజేష్, శ్రీనివాస్,లక్ష్మికాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రజలని శాంతియుత ఉద్యమాలను చేసుకొని ఇవ్వండి..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** ప్రజలని శాంతియుత ఉద్యమం చేసుకొని ఇవ్వండి. పచ్చటి పంట పొలాలను నాశనం చేస్తామంటే ప్రజలు ఒప్పుకోరని ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రజలను ఒప్పించి భాగస్వామ్యం చేసుకుని అభివృద్ధి చేయాలి లేనిచో ప్రజలు వద్దనుకున్న మైలారం మైనింగ్ను రద్దు చేయాలని పౌరహక్కుల సంఘం సీనియర్ నేత. ప్రొఫెసర్ హరగోపాల్. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్ లు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారం గ్రామంలో మైనింగ్ పనులకు వ్యతిరేకంగా మైలారం పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం నుండి చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ , ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ లను వెల్దండ పోలీస్ స్టేషన్ సమీపంలో పోలీసులు అరెస్టు చేసి వెల్దండ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బల్మూరు మండలం మైలారం గ్రామంలో మైనింగ్ పనులకు వ్యతిరేకంగా గ్రామస్తులు తెలుపుతున్న నిరసనకు మద్దతుగా వెళుతున్న మమ్మల్ని పోలీసులు అరెస్టు చేసి అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామికమన్నారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేవారు ఆత్మగౌరవ పోరాటం కోసమే తెలంగాణ ఉద్యమాలు జరిగాయి. ఇలా నిర్బంధాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం మనం సాధించే వారమా అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రధానంగా ఖనిజ వనరుల వ్యాపారం తో తొందరగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో కొంతమంది వ్యాపారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా మైనింగ్ పనులు చేపడుతున్నారు. ప్రజలు వద్దన్న మైనింగ్ పనులను ఆపడం! లేక ఖనిజం వనరుల తో దేశానికి రాష్ట్రానికి జరిగే మేలు ప్రజలకు వివరించి ప్రజలను ఒప్పించి ముందుకు వెళ్లాలే తప్ప.. అక్రమ అరెస్టులతో ప్రజలను ఇబ్బందులకు గురి చేసుకుంటూ మైనింగ్ వ్యాపారం చేయడం తగదని వారు హితవు పలికారు. ప్రజల జీవనాధారం మీద ఇబ్బంది పడే విధంగా మైనింగ్ ను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలు వద్దన్న ప్రాజెక్టులను ప్రభుత్వం తీసుకురావడం ఇంతవరకు సమంజసం ఉన్నారు. బల ప్రయోగంతో కనిజ సంపద తోవ్వుకోవాలనుకోవడం సరైన నిర్ణయం కాదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలు కోరుకునే అభివృద్ధి చేయలే తప్ప వారు వద్దన్నా వారిపై రుద్దడం చేరడానికి హితవు పలికారు. వీరికి మద్దతుగా కల్వకుర్తి సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ ఉందండ పోలీస్ స్టేషన్ విచ్చేసి మద్దతుగా నిలిచారు.

## నేటినుంచి తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంలో శ్రీమడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు-సీమల ఆశోక్ పహిల్వాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరజక కులస్థుల కుల గురువు అయిన శ్రీ మడేల రాజస్వామి పేరిట ఈనెల 21వ తేదినుంచి 23వ తేదివరకు మడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను కార్వాన్ తాళ్ళగ డ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు సీమల ఆశోక్ పహిల్వాన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కబడ్డీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశోక్ పహిల్వాన్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంలో కుస్తీ ఆటగాళ్లను మరింత ప్రొత్సహించేందుకే రెజ్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సోమవారం రోజున కుస్తీ పోటీల్లో పాల్గొనే ఆటగాళ్ళ పేర్లను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమడేల రాజస్వామి గొప్ప శివ భక్తుడని,ఆయనకు ఎంతో భక్తి ఉందని, ఆయన గురువు బసవేశ్వరుడని ఆయన చెప్పారు. ఆనాడు ఏల్లమ్మ అమ్మవారి బట్టలు ఉతికి బట్టల మూట కట్టుకుని వెళ్ళుతుండగా, ఓ వ్యక్తి అనుకోకుండా ఆ మార్గంలో బట్టలమూటమీద చెయ్యి పెట్టడంతో, ఒక్కసారిగా శ్రీమడేల రాజస్వామి ఉగ్రరూపం దాల్చి, అతని తల నరికివేశాడని, ఏనుగునుసైతం తమ కుల గురువు ధాటికి తట్టుకోలేక చనిపోయిందని,ఈవిషయం రాజు గారికి ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు రాజు వెంటనే మడేల రాజస్వామి గురువు అయిన బసవేశ్వరుడికి పిలిచి,అతని శిష్యుడి ఆరాచకాల గురించి, ఫిర్యాదు చేయడం జరిగిందని, మీ శిష్యుడివద్ద అంత గొప్ప మహిమ ఉంటే, చనిపోయిన వ్యక్తి,ఏనుగులను తిరిగి బతికించమని రాజు విన్నవించడం జరుగుతుందన్నారు. అందుకు గురువు ఆజ్ఞ మేరకు మడేల రాజస్వామి వెంటనే తనవద్దనుంచి విభూదిని వాటిమీద చల్లడంతో, ఒక్కసారిగా చనిపోయిన మనిషి, ఏనుగు తిరిగి బతకడంతో, ఒక్కసారిగా రాజు,ప్రజలుసైతం మడేల రాజస్వామిలోనున్న భక్తికి మెచ్చుకుంటారని ఆయన తెలిపారు. రెజ్లింగ్ క్రీడలో నిజాం సర్కార్ పాలనలో సీమల మైసయ్య సాలర్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటిచెప్పారని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యాదయ్య, ఆ తర్వాత సీమల జ్ఞానేశ్వర్,సీమల ఆశోక్‌లుకూడా కుస్తీ పోటీల్లో పాల్గొని పలు గోల్డ్ మెడల్స్‌ను సాధించారని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంతో యువకులు ఉత్సాహంగా మందుకు వచ్చారని,తమ ముఖ్య ఉద్దేశ్యం కార్వాన్ నియోజకవర్గంలో చాలా మంది యువకులు రెజ్లింగ్‌లో ఎంతో ప్రతిభ ఉన్నందున,వారిని మరింత ప్రొత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ్ముడు ఏ.కొండల్‌రెడ్డి,సి.వెంకటేష్ పహిల్వాన్,సి, నర్సింగ్ పహిల్వాన్,సదా పహిల్వాన్,సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,కట్టా లింగం పహిల్వాన్,లేబర్ యూనియన్ నేత సీమల శంకర్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ కుస్తీ పోటీలను తిలకించేందుకు వచ్చే రెజ్లింగ్ క్రీడాకారులకు కబడ్డీ స్టేడియంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆశోక్ పహిల్వాన్ తెలిపారు.

## డాక్టర్ శశిధర్, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ వెంకటేశ్వర్లు క్యాలెండర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025ను కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆనంద%శీ%, దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి నాయుడు, యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్, సెక్రెటరీ డాక్టర్ బి నరసింహ, ట్రెజరర్ శ్రీ. %ణ%.మక్ల, లేడీ సెక్రటరీ డాక్టర్ వెంకటలక్ష్మి, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ గంగాధర్, రమాదేవి, డాక్టర్ యాదగిరి, పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో గ్రామ సభలు ఏర్పాటు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయనున్నామని హయత్ నగర్ తాసిల్దార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఈనెల 21వ తేదీ నుంచి 22 వరకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు డా॥ రాజాగారి ఆపాత మధురం (రెండవ సంపుటి) పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: డా॥ రాజాగారి ఆపాత మధురం రెండవ సంపుటిని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియం 8వ అంతస్తు, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, హైదరాబాద్‌లో 21వ తేదీ మంగళవారం ఉదయం 9.31ని॥లకు డా॥ గురవారెడ్డి సభాధ్యక్షతన శాంతాబయోటిక్ వ్యవస్థాపకులు డా॥ వరప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. జె. మధుసూదన శర్మ కృతి స్వీకర్త, విశిష్ట అతిథులు ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి, ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్, ఆత్మీయ అతిథి డా॥ మృణాళిని ప్రముఖ రచయిత్రి, జొన్నలగడ్డ శ్రేష్ఠ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానంతో కార్యక్రమం జరగనుంది.

## ఎస్.కె.డినగర్ శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి దేవాలయంలో ఆలరించిన ప్రవచనా సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానం హింధూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త సారధ్యంలో ప్రవచన సప్తాహ మహోత్సవం ప్రారంభమయింది. సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పినాకపాణి శర్మ ప్రవచనంతో ప్రారంభమైన కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ సోమారెడ్డి, కార్యదర్శి జానకి రామారావు, జాయింట్ సెక్రటరీ రఘురాం లు హాజరై భక్తుల సమక్షంలో ప్రవచన కర్తను సన్మానించి తమ దేవాలయ ప్రాంగణంలో ప్రవచన కార్యక్రమం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని నిర్వాహకులను కోరారు. మురళి సహాయ సహకారాలతో ప్రవచన సప్తాహం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ధర్మాచార్య సుగ్గున శ్రీ రాములు ప్రవచన కర్తలతో సమన్వయం చేసి కార్యక్రమం ఏడు రోజులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రవచనా సప్తాహ కార్యక్రమాలలో భక్తులు, కాలనీల వాసులు పాల్గొని జయప్రదం చేయాలని దేవాలయం తరపున కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## వాటర్ ట్యాంక్, క్రీడాపరికరాల అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంక్, క్యారం బోర్డ్, క్రికెట్ బ్యాట్, స్పోర్ట్స్ పరికరాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నిర్వాహకులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన ఉదయ్ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి, ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కిరణ్,శ్రీకాంత్,నరేందర్ మరయు బిజెపి నాయకులు శంకరయ్య,మునగాల హరీష్ రెడ్డి,నాంపల్లి రామేశ్వర్,యంజాల్ జగన్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచండి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ విభాగంకు చెందిన ఎలక్ట్రీషిన్లకు జీవణ ప్రమాణాలకు తగినట్లుగా జీతాలు పెంచాలని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ -1 అధ్యక్షులు, సీనియర్ సిటజన్స్ ఫోరం నాయకులు చీమర్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తమ జీవన ప్రమాణాలకు తగినట్లుగా తమ జీతాలు పెంచాలని ప్రశాంత వాతావరణంలో దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్మికుల ఆవేదనను ప్రభుత్వ ఉన్నతాధికారులు పట్టించుకోవాలన్నారు. తమ కష్టానికి తగినట్లుగా వేతనాలు పెంచాలని ధర్నా చేస్తున్నా కూడా ఏ ఒక్క అధికారి ఎవరికి పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల చీమర్ల విచారం వ్యక్తం చేశారు. కార్మికుల చేస్తున్న నిరసన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన వేతనాలు ఇచ్చి వారితో సరైన పని చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు సహృద్భావంతో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలీ చాలనీ జీతాలతో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచకుండా ఇన్నిరోజులుగా వారిని మానసికంగా హింసించడం ఏ మాత్రం తగిన విషయం కాదని, జిహెచ్ఎంసి సప్లై అన్నా నీకు నీ సేవలకు సలాం అన్న అంటు చాలా గొప్పగా మాట్లాడే పెద్దలు కార్మికులు కడుపు మాడ్డుకొని పని చేయాలంటే ఏ విధంగా తగునో ఆలోచించి ఉన్నతాధికారులు ఈ విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువెల్లి కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా చీమర్ల కృష్ణారెడ్డి ఉన్నతాధికారులను కోరారు.

## చెత్త రహిత డివిజన్‌గా బిఎన్‌రెడ్డినగర్

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరు కుపోయి ఇబ్బందికరంగా ఉందని సమాచారం తెలు సుకున్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు సోమవారం కాలనీలలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చెత్తచెదారాల మూలంగా ఉత్పన్నమయ్యే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమదం ఉందని క్రమం తప్పకుండా చెత్తను శుభ్రం చేయాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సానిటేషన్ సూపర్‌వైజర్ అజిమ్ ఉద్దిన్, జవాన్ యాదయ్య, ఎఫ్ఎ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల

### కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్ తో కలిసి వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెల్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి అధికారులతో చెప్పి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## జాతరలో విరిగిన జెయిట్ వీల్. తోటిలో తప్పిన పెను ప్రమాదం.

### ప్రజల పురాణాలతో చెలగాటమాడుతున్న నిర్వాహకులు.

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల రంగాపురం



గ్రామంలో జరుగుతున్న జాతర ఉత్సవాల్లో భాగంగా ఉయ్యాలలా ఊగే వినోదాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఆదివారం సెలవు దినం కావడంతో నిరంజన్ షావలి దర్గాను దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అందులో ఆదివారం రాత్రి జాయింట్ ఉయ్యాలపై పెద్దలు పిల్లలు ఊగుతుండగా మధ్యలో జాయింట్ ఉయ్యాల విరిగింది భక్తులను కిందికి దింపకుండానే నిర్వాహకులు జాయింట్ వీల్ కు వెల్డింగ్ చేస్తూ భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని నిర్వాహకులపై ప్రజలు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు స్పందించి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గ్రామ అభివృద్ధికి కృషి.. మార్కెట్ కమిటీ సభ్యులు రాజశేఖర్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కల్వకుర్తి మార్కెట్ కమిటీ సభ్యులు రాజశేఖర్ అన్నారు సోమవారం మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తోనే ఈ నియోజకవర్గ%శీ% అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో. గ్రామస్తులు. మిల్క్ సెంటర్ అధ్యక్షులు బాలయ్య. నాయకులు. యాదయ్య. ముత్యాలు. బాలకృష్ణ. భీమరాజు. జంగయ్య. బాలయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఈనెల 24 వరకు గ్రామసభలులు ఎంపీడీవో వెంకట్ రాములు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేటి నుండి ఈ నెల 24 వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీటీవో వెంకట్ రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లబ్ధిదారుల తుది ఎంపికపై నేటి నుండి గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామ సభలు నిర్వహిస్తారన్నారు, 21వ తేదీన పంజుగుల, మార్చాలా, తర్నికల్, జీడిపల్లి, 22వ తేదీన గుండూరు, లింగసానిపల్లి, జిల్లెల, లింగంపల్లి, వెంకటాపూర్ తండా, వెంకటాపూర్, సుద్దకల్, ముకురాల, 23 వ తేదీన రఘుపతిపేట, తుర్కపల్లి, కురుమిద్ద, జీడిపల్లి తండా, ఎల్లికట్ల, బెక్కర, జంగారెడ్డిపల్లి, ఎల్లికల్, 24 వ తేదీన వేపూరు, తర్నికల్ తండా, తోటపల్లి, తాండ్ర, గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట రాములు పేర్కొన్నారు.

## అర్హులను గుర్తించి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం..

### - తహసిల్దార్.కార్తీక్ కుమార్..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తామని వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ. రేషన్ కార్డు కోసం ఏవిధంగా దరఖాస్తు చేసుకున్న ఆ కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరిగా వస్తుందన్నారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల లిస్టు ఫైనల్ లిస్టు కాదని అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. అర్హులై ఉండి రేషన్ కార్డు రాకుంటే గ్రామ సభ ద్వారా మరోసారి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. ప్రజా పాలన, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందకుండా ఆయా గ్రామాలలో నిర్వహించే గ్రామ సభలలో అధికారులు చదివే రేషన్ కార్డు లిస్టులు పరిశీలించి లిస్టులో పేర్లు నమోదు కాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### - నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం






**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లోజనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు, ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం,అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్లు, ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్ , మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో సిద్ధంగా ఉండాలని, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, ప్రభుత్వ శాఖల, శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్ , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు - కలెక్టర్ సిక్త పట్నాయక్




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెంషాలం ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోండి



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. 17.10.2024న జిల్లా పంచాయతీ అధికారి గ్రామంలో విచారణ నిర్వహించి రూ.1లక్షా 73వేలు దుర్వినియోగం అయినట్లు తేల్చారని, దీనికి గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కారణమని నిర్ధారించినట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శిని తక్షణమే సస్పెండ్ చేసినప్పటికీ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ పై మూడు నెలలైనా చర్యలు చేపట్టలేదని, దుర్వినియోగమైన నిధులు రికవరీ చేయలేదని పేర్కొన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిధులను రికవరీ చేయాలని, రాబోవు ఎన్నికల్లో వారిని అనర్హులుగా ప్రకటించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పోలేపల్లి కి చెందిన నాగోజి, యాదయ్య, ఆంజనేయులు, రాఘవేందర్, కె.యాదయ్య సత్యనారాయణ, రాములు గౌడ్, గొల్ల పోచయ్య తదితరులు ఉన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757